క్లుప్తంగా

రోడ్డు నిర్మాణానికి నిధులు



ప్రొసీడింగ్ అందిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

తానూరు: మండలంలోని ఝరి(బి) నుంచి మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం వరకు పంట పొలాలకు వెళ్లేందుకు నిర్మించే రోడ్డు నిర్మాణానికి రూ.2 లక్షలు విడుదలైనట్లు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం భైంసా మండలం దేగాం గ్రామంలోని తన నివాసంలో మంజూరైన రూ.రెండు లక్షల ప్రొసీడింగ్‌ను గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రకాంత్‌యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవిదాస్, మాధవ్, నాయకులు బాబన్న, సాయినాథ్, శ్రీనివాస్, విఠల్, బాబు, కైలాశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై ఉద్యమబాట



మాట్లాడుతున్న రాంనాథ్

నిర్మల్: ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజాసమస్యలపై ఉద్యమబాట పేరుతో పలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు బీజేపీ పిలుపునిచ్చిందని ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి, సీనియర్ నేత రావుల రాంనాథ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని మహేశ్వర్‌రెడ్డి నివాసంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. డీఎంకే నాయకులు సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలకు సోమవారం నిరసన తెలుపుతామన్నారు. ఈనెల 12నుంచి వరుసగా కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఈనెల 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు సాదం అరవింద్, ముత్యంరెడ్డి, రమణారెడ్డి, చంద్రకాంత్, సాగర్, నారాయణ, హరీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గజ్జలమ్మ దేవికి పూజలు

కుంటాల: కుంటాల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు అభిషేకం అలంకరణ, పల్లకిసేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు.

బీజేపీ టికెట్ కోసం దరఖాస్తు



దరఖాస్తు చేసుకుంటున్న బాజీరావు

భైంసా: ముధోల్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున పోటీ చేసే అవకాశం కల్పించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్‌ఆర్‌ఐ బోస్లే బాజీరావు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. ఇటీవల పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన బాజీరావు కొన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. వారి వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ పరిశీలన

నిర్మల్: ఈనెల 15న నిర్మల్‌లమెడికల్ కాలేజీ ప్రారంభోత్సవం నేపథ్యంలో ఆదివారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) రమేశ్‌రెడ్డి కళాశాలను పరిశీలించారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా వర్చువల్‌గా వైద్యకళాశాల ప్రారంభోత్సవం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వారి వెంట మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ జేవీడీఎస్ ప్రసాద్, సూపరింటెండెంట్ దేవేందర్‌రెడ్డి, డిప్యూటీ సూపరిటెండెంట్ సునీల్, వైస్ ప్రిన్సిపాల్ సరోజ తదితరులు ఉన్నారు.

దంపతులకు డాక్టరేట్

నిర్మల్: సామాజికసేవా విభాగంలో జిల్లాకేంద్రానికి చెందిన దంపతులు ఎం.రవికుమార్ రెడ్డి, జి.నీతా డాక్టరేట్ పొందారు. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో చెన్నైలో ఆదివారం జరిగిన స్నాతకోత్సవంలో వీరికి పట్టా ప్రదానం చేశారు. వీరు లక్ష్మీ కావేరి చారిటబుల్‌ట్రస్ట్, లయన్స్‌క్లబ్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. తమను గుర్తించి డాక్టరేట్ అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని సేవలు అందిస్తామని డాక్టర్ రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

హాస్టల్ విద్యార్థికి అస్వస్థత

కుభీర్: మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి హరికి ఆదివారం రాత్రి 8గంటలకు వాంతులు మొదలయ్యాయి. వెంటనే సిబ్బంది కుభీర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రులు చేరుకుని కుమారుడిని ఇంటికి తీసుకెళ్లారు. హరి ఏదో రంగు తాగినట్లు తోటి విద్యార్థులు పేర్కొన్నారు. ఈ విషయమై వార్డెన్ నగేష్‌ను వివరణ కోరగా ఏదో తినడంతో వాంతులు చేసుకున్నట్లు తెలిపారు.

కంపు కొడుతున్న కాలనీలు..

- అపరిశుభ్రతకు నిలయంగా పట్టణంలోని శ్రీనగర్, రవినగర్
- కానరాని డ్రెయినేజీలు, సీసీరోడ్లు
- చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



రవినగర్‌లో ఇళ్ల మధ్య నిలిచిన మురికినీరు, చెత్తాచెదారం



చిన్నపాటి వర్షానికే శ్రీనగర్‌లో రోడ్డు దుస్థితి



రవినగర్ వెళ్లే దారిలో కంకరతేలి దెబ్బతిన్న రోడ్డు

నిర్మల్‌టౌన్: మున్సిపాలిటీలోని పలు కాలనీల్లో పరిశుభ్రత కరువైంది. ఖాళీస్థలాల్లో పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతోపాటు ఎక్కడికక్కడ చెత్తాచెదారం పేరుకుపోయింది. మున్సిపాలిటీలో 13వ వార్డు పరిధిలో శ్రీనగర్ కాలనీ, రవినగర్‌లో పందులు, పశువుల సంచారం పెరిగి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. రోగాల బారిన పడుతున్నా.. పట్టించుకోవడం లేదని మున్సిపల్ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ఆయా కాలనీల ప్రజలు వేడుకుంటున్నారు.

శ్రీనగర్ కాలనీలో..

మున్సిపాలిటీలోని 13వ వార్డు పరిధిలో ఉన్న శ్రీనగర్ కాలనీలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి.. చెత్తాచెదారం పడేస్తున్నారు. చాలా వీధుల్లో సీసీ రోడ్లు లేవు. కొన్నిచోట్ల రోడ్లు ఉన్నా.. కంకర తేలి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. డ్రెయినేజీలు లేక వర్షపునీరంతా రోడ్లపై పారుతోంది.

రవినగర్ కాలనీలో

మున్సిపాలిటీలోని రవినగర్ కాలనీలో ఖాళీస్థలాలు చెత్తాచెదారంతో నిండిపోవడంతో దుర్గంధం వస్తుంది. దీంతో చుట్టుపక్కల ఇళ్లవారు వారు ఇబ్బంది పడుతున్నారు. పారిశుధ్య సిబ్బంది మురికి కాలువలను శుభ్రం చేయడం లేదు. కాలనీలోనూ పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు లేవు. మరోవైపు విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి.

సమస్యలు పరిష్కరించాలి..

తమ రెండు కాలనీల్లో నెలకొన్న సమస్యలను అధికారులు, పాలకులు పరిష్కరించాలని ఆయా కాలనీల ప్రజలు వేడుకుంటున్నారు. ఏటా ఇబ్బందులు తప్పడం లేదని.. ఇప్పటికైనా పాలకులు తమపై జాలి చూపి కాలనీల్లో చెత్తాచెదారం, బురద లేకుండా చూడాలని కోరుతున్నారు.

రోగాల బారిన పడుతున్నాం



శ్రీనగర్ కాలనీలో ఉన్న ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో వీధులు అపరిశుభ్రంగా మారాయి. దోమలు వ్యాప్తి చెంది పలువురు రోగాల బారిన పడుతున్నారు. రోడ్లు వేయించి విద్యుత్ తీగలను సరి చేయడం వంటి సమస్యలు పరిష్కరించాలి.

– చింతల రవీందర్, శ్రీనగర్ కాలనీ

అధికారుల దృష్టికి తీసుకెళ్తాం

ఇప్పటివరకు ఈ రెండు కాలనీల్లో కొన్ని సమస్యలను పరిష్కరించాం. మిగతా వాటిని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయిస్తాం. సీసీ రోడ్లు వేయించేందుకు చర్యలు తీసుకుంటాం.

– తులసి, 13వ వార్డు కౌన్సిలర్

బీజేపీ జిల్లా ఇన్‌చార్జిగా మల్లారెడ్డి



నిర్మల్: బీజేపీ నిర్మల్ జిల్లా ఇన్‌చార్జిగా ముల్కల్ల మల్లారెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ప్రకటించారు. మల్లారెడ్డి ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతుండగా గతంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. ఆయన సేవలను గుర్తించి జిల్లా ఇన్‌చార్జి పదవిలో నియమించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తానని మల్లారెడ్డి పేర్కొన్నారు. తనను జిల్లా ఇన్‌చార్జిగా నియమించినందుకు కిషన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

యువజన సంఘం అధ్యక్షుడిగా భూషణ్



ఖానాపూర్: మున్నూరుకాపు ఖానాపూర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన భూషణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఖానాపూర్‌లో సంఘ భవనంలో జరిగిన సమావేశంలో మున్నూరుకాపు కులస్తులు భూషణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి పదవి కట్టబెట్టిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుల సహకారంతో సంఘం బలోపేతానికి పాటుపడతానని పేర్కొన్నారు.

ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగుదాం



నిర్మల్‌లో ఈశ్వర్, రజక సంఘాల నేతల నివాళి

- మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్
- ఊరూరా వీరవనిత వర్ధంతి
- నివాళులర్పించిన రాజకీయ పార్టీల నాయకులు, రజకసంఘం సభ్యులు



భైంసారూరల్: వానల్‌పాడ్‌లో నాయకుల నివాళి



నర్సాపూర్(జి)లో రజక సంఘం సభ్యుల నివాళి



లోకేశ్వరం: హవర్గలో ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘం సభ్యులు



కుభీర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



ఖానాపూర్: తిమ్మాపూర్ రజకసంఘం ఆధ్వర్యంలో



ముధోల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



లక్ష్మణచాంద గ్రంథాలయంలో..

నిర్మల్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగుదామని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఆదివారం ఐలమ్మ వర్ధంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో జిల్లా కేంద్రంలో ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. ఈనెల 26న ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి బీసీ సంక్షేమాధికారి లోకేశ్, రజకసంఘం నాయకులు పోశెట్టి, గజ్జారాం, ఊషన్న, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రజకసంఘం సభ్యుల అసంతృప్తి..

రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నామని చెప్పినప్పటికీ ఐలమ్మ వర్ధంతిలో మంత్రి, కలెక్టర్‌లు పాల్గొనకపోవడంపై రజకసంఘం సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. సర్పంచ్ రాజన్న, ముత్యంరెడ్డి, గణేశ్‌పటేల్, రాంకుమార్ ఉన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లైబ్రేరియన్ రాజారాం, ఉపాధ్యాయుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో రజక సంఘం సభ్యులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సట్ల లింగం, శ్రీనివాస్, సట్ల రవి, అంజి, శివన్న, లక్ష్మణ్, రవి, గంగారాం, ముత్యం పాల్గొన్నారు.

సారంగపూర్: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో చాకలి ఐలమ్మ విగ్రహానికి రజకసంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. రజక సంఘం మండలాధ్యక్షుడు చందల సాయినాథ్, ధన్‌రాజ్, రాము, రమేశ్, లక్ష్మణ్, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

కుభీర్: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మండలాధ్యక్షులు సాప పండరి, రజక సంఘం మండలాధ్యక్షులు చిన్న భోజన్న, పోతన్న, శేఖర్, రాందాస్ ఉన్నారు.

కుంటాల: మండలకేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ దత్తాద్రి, సర్పంచులు ఆనందరావు పటేల్, దాసరి కిషన్, పద్మాబాయి, ఆత్మ మాజీ చైర్మన్ సబ్బి అశోక్ రెడ్డి, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ఖానాపూర్, తిమ్మాపూర్ రజక సంఘాల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అంతకుముందు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో వర్ధంతిని ఆయన క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ శ్రేణులు నిర్వహించారు. రాజన్న, శంకర్, నర్సయ్య, లక్ష్మి, రాజేందర్, చంటి, లింగేష్, లింగన్న, శేఖర్, రాజశేఖర్, అశోక్, స్వప్న, జ్యోతి తదితరులు ఉన్నారు.

ముధోల్: మండల కేంద్రంలో రజకసంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిల్, వీడీసీ అధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి సాయినాథ్, రజక సంఘం సభ్యులు సుభాష్, శివరాం, బాలాజీ, రాజు, జలన్న, గంగాధర్ బీజేపీ నాయకులు పోతన్న, జీవన్, మోహన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు

లోకేశ్వరం: మండల కేంద్రంతోపాటు హవర్గ, రాజూర, రాయపూర్‌కాండ్లీ, కన్కపూర్ తదితర గ్రామాల్లో ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



నిర్మల్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో నివాళులు

నిర్మల్: జిల్లాకేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ మాట్లాడుతూ తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ సామాజిక మార్పు, ఆత్మగౌరవం కోసం నిజాం నిరంకుశత్వంపై పోరాడారన్నారు. పార్టీ జిల్లా ఇన్‌చార్జి మార రాజన్న, మహిళా కన్వీనర్ ఎస్.కే.లక్ష్మి, నియోజకవర్గ అధ్యక్షుడు నిమ్మ గణేశ్, కార్యదర్శి లింగన్న, లతాయాదవ్, కరుణ, సునీత, నరేష్, గంగాధర్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాడుదామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అడివయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐలమ్మ విగ్రహం వద్ద ఆదివారం పార్టీ నాయకులు నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి గౌతంకృష్ణ, దుర్గం నూతన్‌కుమార్, బొమ్మెన సురేష్, సుజాత, తొడసం శంభు, భోజన్న, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

పెరిక సంఘాన్ని బలోపేతం చేద్దాం



నియామక పత్రం అందుకుంటున్న భూమన్న

కడెం: కలిసికట్టుగా పెరిక(పురగిరి క్షత్రియ) సంఘాన్ని బలోపేతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూసాని శ్రీనివాస్, చుంచు భూమన్న అన్నారు. ఆదివారం మండలంలోని కొండుకూర్ గ్రామంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన పెరిక కుల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హైదరాబాద్‌లో సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించారని.. జిల్లా, మండలాల్లోనూ స్థలం కేటాయించి పెరికలకు బీసీ బంధు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా, మండలాల కార్యవర్గాలను ఎన్నుకున్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడిగా దస్తురాబాద్ మండలం పెర్కపల్లెకు చెందిన చుంచు భూమన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కడెం మండలాధ్యక్షుడిగా మండలంలోని కొండుకూర్‌కు చెందిన ముక్కెర శ్రీనివాస్, దస్తురాబాద్ మండలాధ్యక్షుడిగా లసెట్టి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం నాయకులు సుంకరి ఆనంద్, విజయ్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరం కడెం మండలాధ్యక్షుడు గొళ్ల వేణుగోపాల్, గంగాధర్, భూమేశ్, మల్లేశ్, తిరుపతి, వెంకటేశ్, సత్యం, చక్రపాణి, లచ్చన్న, సురేశ్, వెంకటరాజు ఉన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకటరాజు

లక్ష్మణచాంద: కడెం మండలం కొండుకూర్‌లో జరిగిన పెరిక సంఘం జిల్లా సమావేశం నిర్వహించారు. ఈమేరకు లక్ష్మణచాంద మండలం కనకాపూర్‌కు చెందిన సంగెం వెంకటరాజును పెరిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, సభ్యులు

నిర్మల్: జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవాలని.. చిన్నపాటి కారణాలకు క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదని డీఎస్పీ గంగారెడ్డి, నిర్మల్ సైక్లింగ్‌క్లబ్ సభ్యులు, వైద్యులు పేర్కొన్నారు. ఆత్మహత్యల నివారణ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం ఉదయం జిల్లాకేంద్రంలో ఎన్టీఆర్ మినీస్టేడియం నుంచి శివాజీచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆత్మవిశ్వాసంతో బతుకుదాం, ఆత్మహత్యలను నివారిద్దాం అంటూ వారు పిలుపునిచ్చారు. సైక్లింగ్‌క్లబ్ సభ్యులు, వైద్యులు బీఎల్‌ఎన్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, సైకియాట్రిస్ట్ సురేశ్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు తరలిరావాలి



సారంగపూర్: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నేతలు

సారంగపూర్: మండలంలోని చించోలి(బి)ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 17న మంత్రి ఐకేరెడ్డి ఆవిష్కరిస్తారని బీఆర్‌ఎస్ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద ఎంపీపీ మహిపాల్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ మాధవరావు విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ సంఘం నాయకులు, దళితసంఘాల నేతలు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రైతుబంధు జిల్లా అధ్యక్షుడు నల్ల వెంకట్రామిరెడ్డి, కౌట్ల(బి) పీఏసీఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, చించోలి(బి) ఎంపీటీసీ సభ్యుడు వెంకటరమణారెడ్డి రాజ్‌మహ్మద్, అడెల్లి లక్ష్మీనారాయణగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు పిల్లి నాగయ్య, రాజేశ్వర్‌రావు, లింగారెడ్డి, నర్సారెడ్డి, చిన్నయ్య తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: చించోలి(బి) ఎక్స్‌రోడ్డు వద్ద ఈనెల 17న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఆదివారం మండల కేంద్రంలో విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మోడం శంకర్, హర్షముత్తన్న, మల్లేశ్, భోజన్న, నరేశ్ ఉన్నారు.

తిమ్మాపూర్‌లో..

భైంసారూరల్: చించోలి (బి)లో ఈనెల 17న మంత్రి ఆవిష్కరించే అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరావాలని అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొంతం మురళీధర్ అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో లస్మన్న, డాలక్ష్మణ్, భాస్కర్, బి.గోపి, రాజేశ్, బాబు, ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

విద్యార్థులకు సన్మానం

లక్ష్మణచాంద: మండల కేంద్రానికి చెందిన వోస హాసిని, పాగల రాహుల్ అనే ఇద్దరు విద్యార్థులు ఇటీవల ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. దీంతో ఆదివారం వారిని లక్ష్మణచాందలో ఉద్యోగ,ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆ సంఘం అధ్యక్షుడు రాజారాం, సత్యనారాయణ, భూమన్న, జోగు శ్రీనివాస్, సహకార జూనియర్ కళాశాల అధ్యక్షుడు కొట్టూరి నారాయణ, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

లక్ష్మణచాంద: ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన మండల కేంద్రానికి చెందిన చెవ్వ నచ్చేందర్‌ను ఆదివారం లక్ష్మణచాందలో ముదిరాజ్ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం సభ్యులు పోశెట్టి, రవీందర్, రవి, రజినీకాంత్, సుమన్ పాల్గొన్నారు.

కుంటాలలో సన్మానం..

కుంటాల: మండలంలోని రాజాపూర్‌తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాటి సోమేశ్వర్ ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్నారు. ఆదివారం కుంటాలలో సోమేశ్వర్‌ను పలువురు సన్మానించారు. కార్యక్రమంలో దత్తాద్రి, సబ్బిడి గజేందర్, రాకేశ్, మేర సంతోశ్, పవార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

కుంటాల: కాంగ్రెస్ హయాంలోనే దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ నాయకుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అందాకూర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దేవిదాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవిదాస్, నవీన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్ గ్రామానికి చెందిన తెలుగు పండితుడు కదారి దశరథ్ రాసిన పుస్తకాన్ని ఆదివారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ రాజన్న ఆవిష్కరించారు. దశరథ్ సద్య స్ఫూర్తి–సమతామూర్తి పుస్తకాన్ని రాశారు. అనంతరం ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కదారి దశరథ్, అట్టోలి భూమన్నను గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. ముత్యంరెడ్డి, గణేశ్ పటేల్, రాంకుమార్ ఉన్నారు.

ఆదర్శ యూత్ కార్యవర్గం

కుంటాల: మండల కేంద్రంలోని ఆదర్శ యూత్ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జుట్టు చరణ్, ఉపాధ్యక్షుడిగా జక్కుల సంతోష్, గౌరవ అధ్యక్షులుగా శివ ప్రసాద్, కోశాధికారులుగా విజయ్, మహేశ్, సభ్యులుగా వినోద్, గజ్జారాం, రవి, నవీన్, రమేష్, చిన్నయ్య ఎన్నికయ్యారు.

జాన్సన్‌నాయక్ పర్యటన

కడెం: ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్ ఆదివారం మండలంలోని లింగాపూర్, మల్లన్నపేట్ గ్రామాల్లో పర్యటించారు. పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయం వద్ద కట్టిన ముడుపు విప్పారు. అనంతరం బీడీ కంపెనీ టేకదార్లతో సమావేశమయ్యారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, రైతుబంధు అధ్యక్షుడు జీవన్‌రెడ్డి, స్టీఫెన్, ఆత్మ కమిటీ చైర్మన్ సతీశ్, సర్పంచ్‌లు బాలవ్వ, గంగన్న, ఉపసర్పంచ్‌లు రంజిత్, మల్లేశ్, లచ్చన్న, లక్ష్మణ్ ఉన్నారు.

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్, తర్లపాడ్ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. పట్టణంలోని జాన్సన్‌నాయక్ క్యాంపు కార్యాలయంలో పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా.. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రమేశ్, ఎర్రన్న, చిన్నయ్య, శ్రీనివాస్, శంకర్, సాగర్, అశోక్, సాయన్న, రాజేశ్వర్, రాజన్న, రవీందర్ తదితరులు ఉన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం

ఖానాపూర్: పట్టణంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో ఆదివారం రాత్రి అర్చకులు చక్రపాణి నర్సింహమూర్తి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తిరుపతి దేవస్థానంలో నిర్వహించిన కోటి హనుమాన్ చాలీసా పారాయణం పురస్కరించుకొని శ్రావణమాసం, ఏకాదశి సందర్భంగా పారాయణంతో పాటు భగవద్గీత సత్సంగ్ నిర్వహించారు.

కుంటాలలో..

కుంటాల: మండల కేంద్రంలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా సామూహిక హనుమాన్ చాలీసాను భక్తిశ్రద్ధలతో పారాయణం చేశారు. గురుస్వాములు భుజంగం గణపతి, కదార్ల హరిప్రసాద్, చిప్ప గజానంద్, ఎల్లమ్మల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.